సీరియల్ —చివుకుల పురుషోత్తం

(క్రిందటి సంచిక తరువాయి)

37 శేఖర్ ఆందోళనగా అల్లు చేరాడు ఎదురుగా నిలబడ్డ రాజేశ్వరిని చూచి ఆశ్చర్యపోయాడు.

రాజేశ్వరి చక్కగా స్నానంచేసి, చీర కట్టుకొని, జడ వేసుకొని, టాయిలెట్ చేసుకొని, తలలో పూలు పెట్టుకొని, చేతిలో హాండ్ బాగ్ పట్టుకొని ఉంది ఆ బాగ్‌లో నీలం రంగు పాకెట్ పట్టుక పైకి తొంగి చూస్తున్నది అయిదు లోజాలుకుగాను శేఖర్ రాజేశ్వరి ముఖంలో మందహాసాన్ని చూచి, "రాజా!" అంటూ ఆవేశంగా ఆమెను కౌగలించుకున్నాడు

"శేఖర్! వద, పోదాం — నీ మామ గారి ఇంటికి అక్కడ నీ కిడ్డరు మరద శ్శున్నారు ఇద్దరు బావ మరదులున్నారు. కానీ, శేఖర్! దుర్గమ్మ ఏం చేస్తుందో తెలియదు అయినా పోదాం వద" అన్నది రాజేశ్వరి

ఇద్దరూ రిక్షాలో వెళ్ళి దుర్గమ్మ ఇంటి ముందు దిగారు రాజేశ్వరియే ముందు రిక్షా దిగి నేరుగా ఇంట్లో కెళ్ళింది.

కమలా, విమలా, రామూ, ప్రసాద్ దిగులుగా రాజేశ్వరి వస్తూంటే చూచారు ఆ తండ్రి పోయిన దుఃఖం వారి నింకా వదలేదు.

దుర్గమ్మ గోడకు చేరగిలబడి దిగులుగా కూర్చుని ఉంది

రాజేశ్వరి దుర్గమ్మ ఎదురుగా కూర్చుని నీలం పాకెట్ తీసి తెరిచి ఎదురుగా పెట్టి, "దుర్గమ్మ పిన్నీ! ఇది తీసుకొని మా నాన్నను క్షమించు" అన్నది

ఆయోమయంగా చూస్తున్న దుర్గమ్మ చేతులలో చీర మడతలలో ఉన్న ఉత్తరాన్ని పెట్టింది

ఆమె ఆ ఉత్తరాన్ని ఒక విముఖంతో మొదటి రెండు లైన్లూ చదివి, ఆశ్చర్యంగా రాజేశ్వరిని చూసి, "నీవేనా తులసి కూతురువు! తులసి అంటే డాక్టర్ గార్ని రెండో పెళ్ళి చేసుకొన్న ఆమేనా?" అన్నది దుర్గమ్మ, ఇంతింత కండ్లు చేసుకొని

"అవును" అన్నది రాజేశ్వరి

ఒక్క క్షణంపాటు గందరగోళం అయిపోయింది. పిల్లలందరికీ రాజేశ్వరి తమ తండ్రి కూతురని తెలిసి పోయింది అందరూ బిలబిలా ఆమె చుట్టూ మూగారు. కమల ఆ ఉత్తరం తీసుకొని బిగ్గరగా చదివింది. అంతా నిశ్శబ్దంగా తమ తండ్రి జాబును ఆయన వాక్యావళి శ్రద్ధగా విన్నారు

జాబు చదవడం అయిపోగానే దుర్గమ్మ పెద్దగా ఏడుస్తూ రాజేశ్వరిని కౌగలించుకుంది

"అయ్యయ్యో! ఎంత నేరం జరిగిపోయింది! ఆ పిచ్చి మారాజు గుండెలో పెద్ద కూతురు మీద ఇంత మమకారం ఉందా? ఇదంతా ఆ తులసి మీద ప్రేమేనని తీర్మానపడి ఇరవై సంవత్సరాలకు పైగా ఆయన్ను రాచి రంపాన పెట్టి తంపాత్రా, దేవుడా! అయ్యో రాజేశ్వరీ! ఎంత అన్యాయమై పోయిందమ్మా! ఆ తులసి పెళ్ళి చేసుకొని కొత్త మొగుడుతో కులుకుతుంటే నా పిచ్చి మా రాజు కూతురుమీద గుబులులో, తులసిమీద ప్రేమతో ఆయుర్దాయం చాలుపోతై పోయాడమ్మా!" అంటూ పెద్దగా కేకలు పెట్టుతూ రాజేశ్వరిని కౌగలించుకొని చాలాసేపు ఏడ్చింది.

పిల్లలందరూ అంత దుఃఖంలోకూడా రాజేశ్వరి తమ సొంత అక్క అని విని సంతోషించారు

ఎట్టకేలకు దుర్గమ్మ తేరుకున్నది, రాజేశ్వరి అనునయ వాక్యాలతో. "పిన్నీ! పిలవటంతా నాది. ఆ నాడు నా కీ పాకెట్ నాన్న ఇచ్చినప్పుడు తీసుకొని ఉంటే నా కన్ని సంగతులూ తెలిసేవి నాకోసమై అలమటించి పోయున్న నాన్నను పెట్టి ఆయన దుఃఖాన్ని దూరం చేసేదాన్ని ఆయన ఇంకో ముప్పై పంబై సంవత్సరాలు బ్రతికి ఉండేవాడు. ఆయన తనుదుదే అయిన తులసమ్మ అనబడే మాణిక్యం తనానికీ పిల్లల్ని కంటూ పోయిగా ఉంటున్నది. దుర్గమ్మ పిన్నీ! ఈ నాటి నుంచీ నీవే నా తల్లివి నాన్న అన్నాడు — నే నీ ఇంటికి పెద్దపిల్లనని, తమ అత్మ నాకోసే ఉంటవి. ఇక నా పాత తల్లికీ, నాకూ సంబంధం లేదు. ఏమంటావ్, పిన్నీ?" అని అడిగింది రాజేశ్వరి

"అమ్మా, రాజేశ్వరీ! ఇన్నాళ్ళూ ఆయన మనస్సు నర్థం చేసుకోలేక నా చేతులతో నేనే ఆయన్ను తంపాను. ఆ పాపం పోవాలంటే ఆయన ఆఖరి కోర్కెను తీర్చాలి నిన్ను నా మనస్సూర్తిగా నా కూతురుగా అంగీకరిస్తున్నాను, తల్లీ! ఈ చీర, నగ ధరించి నీ తండ్రి ఆత్మకు శాంతిని చేకూర్చు, తల్లీ!" అన్నది దుర్గమ్మ.

వాలాసే చీర తమురాయమ్మను గురించి మాట్లాడుకొన్నారు. తరవాత దుర్గమ్మ చెప్పింది "అమ్మా రాజేశ్వరీ! నేను కాపురాని కొచ్చిన నీదాదికి ఈయనకి ఇంకో స్త్రీతో సంబంధం ఉన్నదనీ, ఆమె కొక కూతురు ఉన్నదనీ, ఆ ఇద్దరూ బెజవాడలో ఉన్నారనీ తెలిసింది మా అత్తగారు వారిని తెచ్చి ఇంట్లోనో లేక ఇంకెక్కడైనానో తెచ్చిపెట్టాలని అనుకుంటున్నారు అప్పుడు నా రక్తం పరిగిపోయింది నన్ను వ్యాయం చేశారని నీదాను ఆ క్షణంనుండీ ఈ కొంపలో నిర్వీ శాంతంగా మంచినీళ్ళు తాగనివ్వలేదు నేను ఆయన కొంచెం అలవ్యంగా ఇంటి కొచ్చినా, బెజవాడ పోయి వస్తాడనే అనుకునే దాన్ని అందుకనే ఆయన మీద వేరాలు కల్పించి మామగారికి చెప్పాను పేకాట ఆడతారనీ, దుబారా చేస్తున్నారనీ మామగార్ని లొంగదీసి ఆస్తి అంతా నా పేరున పెట్టించుకున్నాను ఆయనకు ఒక్క రూపాయి చిక్కితే బెజవాడ పోతా జేమోఅని పైన ఆయనకు చిక్కనీయలేదు జీతం డబ్బులు కూడా నేనే వసూలు చేసేదాన్ని అలాగా ఆయన్ను పర స్త్రీ పాలు కాకుండా రక్షించుకొంటా మనలుతున్నాను నాకీ, తులసీ, పిల్లు గుంటూరు వచ్చారన్న సంగతే నాకు తెలియదు తులసీ తనయిపను తిరస్కరించినదని నాకు తెలియదు ఎప్పుడూ దిగులుగా ఉంటూంటే కూతురుకోసం బాధపడుతున్నాడని ఊహించలేదు తులసికోసం బాధపడుతున్నాడని అనుకున్నాను ఆయనికి చనిపోయేటప్పుడు తులసీ అని రాసిపోయాడు. అంటే తులసిని తీసుకొని రమ్మన్నా దనుకొన్నాను తులసికి పెండ్లి అదని నాకు తెలియదు నాకు నా కే విషయం చెప్పలేదు

నేను చదువూ, సంధ్యా లేని మూర్ఖురాలను ఎలా చేస్తే నా భర్త నాకు దక్కుతాడో తెలియదు దిగులుగా ఉన్నా, ఇంటిపట్టున పడి ఉంటే చాలనుకున్నాను కాని— ఈ దిగులే ఆయన్ను తీసుకుపోతుం దనుకోలేదు "

ఇలా గత జీవితాన్ని మెమరు చేసుకుంటున్నట్లుగా చెప్పింది దుర్గమ్మ.

రాజేశ్వరి పిల్లలవంటర్నీ దగ్గరకు తీసుకొన్నది ఆ పుత్రుతో పితృప్రేమకు అలమటించి పోయిన ఆమె హృదయం చల్లబడినా, అంతులేని దాహం తీరలేదు

రఘురామయ్య కర్మాంతరాలు జరిగిపోయే దాకా రాజేశ్వరి దుర్గమ్మ ఇంటి కెళ్ళి ఎక్కువసేపు గడుపుతూ ఉన్నది

38 ఒక రోజున రాజేశ్వరి దుర్గమ్మ ఇంట్లో కాలు పెడుతూ ఉంటే రామారావు బిక్కమొహం వేసుకొని, బయటకు వెళుతున్నాడు

రాజేశ్వరి అంది: "ఏం, మరిదిగారూ, వెళ్ళిపోతున్నా రేమిటి?"

"క్షమించండి, వదినగారూ! కమల నాకు విడాకు లిస్తా నంటున్నది."

"విడాకులా!"

"అవునండీ! ఇప్పటికీ పాలుగ్రైదుసార్లు కమలకు వలకరించబోతే ముఖం తిప్పుకొని వెళ్ళిపోయింది" అన్నాడు దీనంగా

"రా పోయి కనుక్కుందాం" అన్నది రాజేశ్వరి

రాజేశ్వరి ముందు నడువగా, రామారావు ఆమె వెనుక ఇంట్లో కొచ్చాడు

"ఏం, మళ్ళీ వచ్చావ్?" అన్నది దుర్గమ్మ తీవ్రంగా, రాజేశ్వరి వెనక నక్కిన రామారావును చూస్తూ.

"ఉండు, పిన్నీ! కమలా! ఏమిటి రామారావుకు విడాకు లిస్తా వన్నావట?!"

కమల అన్నది: "అవును ఆయన ముఖం చూస్తే నాన్నను చంపిన హంతకుడు గుర్తుకొస్తున్నాడు అందుకని విడాకులు ఇచ్చి నే వేడ్లైనా ఉద్యోగం చూచుకుంటా నక్కా"

"సరే ఏం, రామారావుగారూ, పోయిగా ఇంకో పెండ్లి చేసుకోండి మళ్ళీ పదివేలు వస్తాయి" అన్నది రాజేశ్వరి వెటకారంగా

"క్షమించండి అలా చేయను కమల విడాకు లిస్తే జీవితాంతం పెండ్లి చేసుకోను మామ బ్రతుకు ఎలా గైందో కండ్లారా చూచి కూడా అంత తెలివితక్కువ పని చేయను నాకు నా బిడ్డంటే ప్రేమ కమలను వదిలి ఉండలేను ఈ కట్టు కానుకల గొడవలు కూడా మా అమ్మే ప్రేరేపణ పెట్టేది నీవు బి ఏ, బి ఇడి చదివావు, ఐదువేల ఇచ్చారు వాడు ఎమ్ ఎ చదివి వదివేలు తీసుకుంటున్నాడు ఎమ్ ఎ కంటె బి ఎ, బి ఇడి కొంచెం తక్కువైనా, మరీ కట్నాలలో అంత తేడా ఉంటే మీ అత్తగారి ఇంట్లో నీ గౌరవం తగలబడిపోతుందని నా కెక్కించింది మా అమ్మ తరవాత నేను అలా ప్రవర్తించాను అంతే కాని, కమలమీద, బిడ్డమీద నాకేం అయిష్టం లేదు" అన్నాడు రామారావు

రాజేశ్వరి దీర్ఘంగా ఆలోచించి ఇలా అంది "సరే నేను చెప్పినట్లు చేయి కమల విడాకులకు దావావెయ్యకుండా చూస్తాను "

కమల — "నేను చచ్చినా ఆయనతో కాపురం చెయ్యను, అక్కా! ఏమిటి ఇలా అయిపోయావు? ఇదివరలో ఇలాటి మగవాణ్ణి ఏంచేసే దానివి?" అంది.

విషాదంగా నవ్వింది రాజేశ్వరి

"సరే, రామారావుగారూ! మరి ఇన్నాళ్ళు ఈ కుటుంబాన్ని నల్చుకొని తిన్నారు వీరిని అనేక కష్టాల పాలు చేశారు మీరు మా ఇంటి నుండి నై దొలగండి మీ సామానులు ఇక్కడికి తీసుకురండి ఇక్కడే ఉండండి ఇన్నాళ్ళూ పెద్దల్లుడి హోదాలో తిన్నారు ఇప్పుడూ ఆ హోదాలోనే వీరికి సంరక్షణ ఇవ్వండి" అన్నది రాజేశ్వరి

"ఓ! అలాగే. సాయంత్రానికి నా సామానులు తీసుకొని వస్తాను" అన్నాడు రామారావు సంతోషంగా.

"నేను చచ్చినా ఒప్పుకోను నా తండ్రిని చంపిన వాడితో నేను కాపురం చేయను" అన్నది కమల.

"కమలా! నాన్నను ఈయన చంపలేదు అంతా తలా కాస్త చంపాము పిన్నీ, నేనూ, అమ్మా తలా కొంత చంపాము తనకు తానే నాన్న తనను చంపుకున్నాడు నూరేళ్ళ జీవితం నలభై రెండేళ్ళకే ముగించుకొని ఎండిపోయిన కాయలాగా పీ క్షణాన్నైనా ఊడిపోవడానికి సిద్ధమై ఉన్నాడు నాన్న అయితే, మీ ఆయన కూసిన పిచ్చికూతకు ఆయన రాలిపోయాడు రామారావును నిందించడం అనవసరం" అన్నది రాజేశ్వరి

కమల మౌనంగా ఉన్నది

"చూడు, కమలా, నీవూ తప్పులు చేశావు మొదట్లో వీరు వది పేసువందలు అలక కట్టుం అడిగినప్పుడే పిన్నిని ఎదిరించి ఉద్యోగంలో చేరి ఉంటే? ప్చ్! ఇలా అనుకోవడం వ్యర్థం నేనూ చాలా అనుకొన్నాను. అందుకని రామారావును క్షమించు తల్లి మాటను విన్న రామారావు చెడ్డవాడు నీవు రామారావును మంచివాడుగా చేసుకో నీవూ ఏదో ఉద్యోగంలో చేరు నేనూ ప్రాక్టీసు పెట్టిన తరవాత ఈ కుటుంబాన్ని ఆదుకుంటాను అందరం కలిసి తమ్ముళ్ళను ప్రయోజకులుగా చేసి నాన్న ఆత్మకు శాంతి చేకూరుద్దాం. ఆ నాటికి గాని నా హృదయంలో తీరని మమతలు పుష్టించిన ఆరని మంటలు చల్లారవు" అన్నది రాజేశ్వరి

అంతా మౌనంగా ఉన్నారు రాజేశ్వరి మళ్ళీ మాట్లాడింది.

"ఇంటికి పెద్దపిల్లగా నా సలహా అది పెండ్లిఅంటే కట్టు కానుకలకోసం కాట్లాడుకోవడం కాదు స్త్రీ—పురుషుల పరస్పర వ్యామోహాన్ని తీర్చుకోవడానికి ఏర్పడ్డ పనని అంతకంటే కాదు. పెద్ద పెద్ద, చిన్న చిన్న కష్టాలకు కాని, మనస్పర్థలకుకానీ తెంపుకోనిపోవడం కాదు

పెండ్లి అంటే అదొక పవిత్ర బాధ్యత ఇక మొగుడు నచ్చలేదంటే ఇప్పుడు కుదరదు. పైగా బిడ్డను కూడా కన్నావు. ఇక ఏం జరిగినా బరవై సంవత్సరాల వరకూ మీరు ఉభయులూ బాధ్యతతో తలిదండ్రుల అనురాగాన్ని పంచి మీ బిడ్డను ప్రయోజకుడుగా చేయాలి అట్టి బాధ్యతలు నిర్వహించేవారికి పెండ్లి అనవసరం

ఈ సృష్టిలో సంతృప్తిపరమైన రెడిమేడ్ భార్యలూ, రెడిమేడ్ భర్తలూ లేరు ఒక పురుషుడిలో అందమైన భర్తను సృష్టించుకోవాలి స్త్రీ. ఒక స్త్రీలో చక్కని భార్యను మలచుకోవాలి పురుషుడు. ఈ ఇద్దరూ కలిసి చక్కని పిరులను సృష్టించాలి

అంటేకాని, పళువుల్లా కామాన్ని తీర్చుకొని, తమ చర్యలద్వారా పుట్టిన సంతానాన్ని పళువులుగా మార్చడం మానవులమైన మనకు తగదు. అలా అంటే పళువులకు కూడా కోపం రావచ్చు మానవు డీ విషయంలో తన ధర్మాన్నుల్లంఘించినట్లు ఏ పళువూ ఉల్లంఘించదు

మానవుడంటే సృష్టిలో అత్యంత సుకుమారమూ, సున్నితమూ అయిన ప్రాణి. అతడికి లేక ఆమెకు తల్లి దండ్రుల ప్రేమానురాగ రక్షణలు రెండు దశాబ్దాల వరకూ రావాలి ఏ పరిస్థితులలోనైనా వాటి నిచ్చి వారిని ప్రయోజకులుగా చేయని తలిదండ్రులు మానవత్వాని కపచారం చేస్తున్నారు

అలాంటి తలిదండ్రుల వల్ల మేము ఎంత బాధ అనుభవించామో, ఈనాటికీ తీరని మమతలు మా హృదయాల్లో కాలుస్తున్నాయో మీకేం తెలుసు? ఏ పూర్వజన్మ సుకృతంవల్లనో మేము మానవులుగా బ్రతుకగలుగుతున్నాం, కారణంతోనైనా

శేఖర్‌కు ఈ నాటికీ కొరవ ఉంది — తన తండ్రిని చూడలేకపోయానని అని తన తండ్రి బ్రతికి ఉంటే ఆయన్ను తెచ్చి తన దగ్గర పెట్టుకొని పూజిస్తానంటాడు శేఖర్ ఒక వేళ తన తల్లి ఆయన్ను ద్వేషిస్తే, ఆయనను దూరంగా ఇంకెక్కడన్నా పెట్టుకొని అటు తండ్రినీ, ఇటు తల్లినీ సేవిస్తా నంటాడు శేఖర్

జరిగిన కథ

★

యౌవనంలో దగాపడినదని రాజేశ్వరి తల్లి తులసమ్మ మగజాతి పట్లు రాజేశ్వరి ద్వేషం పెంచుకొనడానికి అది కారణమైంది విద్యార్థుల దండయాత్ర నుంచి రాజేశ్వరిని, తులసమ్మను కాపాడాడు పోలీసు సూపరింటెండెంటు రాజారాం. తల్లి జీవితంలో పడిన కష్టాలను ఎవరిస్తూ, ఆమెను వివాహమాడి, ప్రేమను, శాంతిని, సౌఖ్యాన్ని ప్రసాదించమని కోరుతూ డాక్టర్ నరేంద్రకు వ్రాసింది రాజేశ్వరి రాజేశ్వరి నిర్ఘంధించగా రాజేశ్వరి శాని, ఆమె తండ్రికాని, మరణించే ముందు అతడు ఎవరో తెలియజేయడానికి సమ్మతించింది తులసమ్మ డాక్టర్ నరేంద్ర తులసమ్మను వివాహం చేసుకొన్నాడు ఇప్పుడు తులసమ్మ పేరు మాణిక్యం తల్లి వివాహం రాజేశ్వరిలో బాలా మార్పు తెచ్చింది తండ్రి గురించిన ధ్యాస అధికమైంది ఆమెలో నరేంద్రను రాజేశ్వరి 'డాడీ' అని పిలువలేకపోయినందుకు మాణిక్యం ఆమెను ద్వేషించసాగింది. వైద్య విద్యార్థి శేఖర్ పట్లు ఆసక్తి కలిగింది రాజేశ్వరికి శేఖర్ తన కథ వివరించాడు తన తల్లి పేరు సూరమ్మ అని తెలుసుకొన్నాడు శేఖర్ ఆ తల్లి తిరిగి వేశ్య అయింది ఆమెకోసం అన్వేషణ ప్రారంభించాడు శేఖర్ అందుకు సాయపడమని రాజారామ్‌ను రాజేశ్వరి కోరింది కమల తండ్రి రఘురామయ్య ప్రవర్తన రాజేశ్వరిలో జాలితోబాటు నిరసన కూడా కలగజేసింది కనకనే రఘురామయ్య అభిమానంతో ఇచ్చిన కానుకను నిరాకరించింది కమల పెండ్లిలో గలభా జరిగింది దుర్గమ్మ మాటలకు కోపంతో ఉడికిపోయిన రఘురామయ్య పక్షవాతం వచ్చి హాస్పిటల్‌లో చేరాడు కోరిన లాంఛనాలు ఇస్తేనే కమలను కాపురానికి తీసుకొని వెళతానని భర్త రామారావు పట్టుబట్టడంతో ఆమె పుట్టింటనే ఉండిపోయింది సూరమ్మ తెనాలిలో ఉందని రాజారామ్ తెలియపరచగా శేఖర్‌తోబాటు రాజేశ్వరి కూడా వెళ్ళింది ఎట్టకేలకు తల్లీ కొడుకులు కలుసుకొన్నారు శేఖర్ తనను వివాహం చేసుకోమని కోరగా రాజేశ్వరి ఆనందంతో అంగీకరించింది నరేంద్ర మా కోరికను మన్నించి వివాహపట్టుణం వెళ్ళి, అతణ్ణి 'నాన్నా!' అని పిలిచి, తల్లి రామనసుకు తృప్తి చేకూర్చింది రాజేశ్వరి మోహన్‌కు సుశీలను ఇవ్వడానికి ఆమె తండ్రి తిరస్కరించాడు సుశీల ఉత్తరం అందుకొని హైదరాబాదు వెళ్ళింది రాజేశ్వరి కమల చెలికాడు విమల వివాహం నిశ్చయమైందని, వచ్చి సహాయం చేయమని దుర్గమ్మ వ్రాసింది రాజేశ్వరి పట్టు సుశీలను తనతో గుంటూరు తీసుకొని వెళ్ళింది అక్కడ ఆమె పథకాన్ని అనుసరించి అల్లు సుశీల—మోహన్, రాజేశ్వరి—శేఖర్‌ల వివాహాలు రిజిస్టార్ ఆఫీసులో జరిగాయి తోడేళ్ళు విద్యార్థులు చేయాత నిచ్చి, కానుకలు అందజేశారు మొత్తం కానుక లన్నింటిని మళ్ళీ మోహన్‌లకు అందజేశారు రాజేశ్వరి శేఖర్, సుశీల తల్లితండ్రులు సమాధానపడి కుమార్తెల్ని అల్లుళ్ళ నీ అదరంభడానికి సన్నద్ధులు విమల వివాహంలో రామారావు అల్లరి చేశాడు దానితో రఘురామయ్యకు తిరిగి 'స్ట్రోక్' వచ్చింది అస్పష్టంగా తులసి అని గొణుగుతూ అతడు రవ అస్పత్రిలో మరణించాడు రామారావులో పరివర్తన వచ్చింది రఘురామయ్య మరణానంతరం ఆతడి మిత్రుడు — లోగడ రఘురామయ్య ఇవ్వగా రాజేశ్వరి నిరాకరించిన పాకెట్‌ను — ఆతడి కోరికపై రాజేశ్వరికి అందజేశాడు దానిలో ఉన్న లేఖ చదివి రఘురామయ్యే తన తండ్రి అని తెలుసుకొన్న రాజేశ్వరి ఆ ఆఘాతానికి తట్టుకోలేక పోయింది ఆమె ఆరోగ్యం దెబ్బతిన్నది చూడవచ్చిన తులసి (మాణిక్యం)ని ఇంట్లో నుంచి వెళ్ళగొట్టింది

★

కాబట్టి, కమలా! ఆలోచనలో లేకుండా కండ్లు మూసుకొని పెండ్లి చేసుకొని, తిట్టుకొంటూ, కొట్టుకుంటూనే బిడ్డను కన్న మీరు, ఈ నాడు విడిపోతే మీ బిడ్డకు ద్రోహం చేస్తున్నారు

మీరు ఆ బిడ్డను, మీలాగే, తీరని మమతలనే ఆరని మంటల కాపాతి చేయకండి ఒకనాటికి మీ బిడ్డ ముందు దోషులుగా నిలబడే పరిస్థితుల నీ నాడు కల్పించుకోకండి ఒక తండ్రిగానీ, ఒక తల్లిగానీ తమ బిడ్డల ముందు నిలబడి, మమ్మల్ని క్షమించండి — అనే పరిస్థితి రావడం దారుణం అలా అడిగినా ఆ బిడ్డలు క్షమించలేని స్థితిలో ఉంటే మహా దారుణం

కమలా! పిన్ని ఐదువేలు కట్నం ఇచ్చి, వాలుగు వేల ఖర్చుతో నీ పెండ్లి చేయబోయే ముందే నీవు వద్దు! ఉంటే సంతోషించేదాని అలక కట్నాలు ఆడిగినప్పుడు తాళిబొట్టు తెంచి రామారావు ముఖాన కొట్టి ఉంటే శభాష్ అనే దానిని వదిహేనువందల కట్నం చేతబట్టుకొని నొగుడి దగ్గరి కెళ్ళకుండా ఉంటే మెచ్చుకొని ఉండేదానిని దుర్మార్గంలో నీ మొగుడు మునిగి ఈ నా కుటుంబాన్ని పీక్కు తింటున్నప్పుడు దాతడిని ఎదిరించి ఉంటే, నీ పక్క నిలబ అడ్డం వచ్చిన వాళ్ళ జుంపు తెంపేదాన్ని కాని, కమలా, నీ వలా చేయలేదు

విద్యావంతురాలివై ఉండి కూడా ఇవన్నీ చూస్తూ తల వంచుకొన్నావు ఇప్పుడు రామారావు పశ్చాత్తాపంతో నిన్ను క్షమించమని అడిగితే బిగువుకుంటున్నావు దానికి నేను నమ్మతింపను. నీ బిడ్డ ముఖం చూచి తండ్రిని క్షమించలేకుంటే పిన్ని నాన్నను లాగా నీవు రామారావును రాచి రంపాన పెట్టు. కానీ, నీ బిడ్డకు, నాన్న మొదటి మమతకీ, తండ్రి ప్రేమను దూరం చెయ్యకు" అన్నది రాజేశ్వరి.

"ఒప్పుకోవే, కమలా" అన్నది దుర్గమ్మ.

"అక్కయ్యా! బావను క్షమించు" అన్నారు పిల్లలంతా.

"కమలా! నన్ను క్షమించు నీవు విడాకు లిచ్చినా నే నిక పెండ్లి చేసుకోను. మీ నాన్నలాగే నీకోసం, బిడ్డకోసం వనిసి నవిసి వస్తాను" అన్నాడు రామారావు

"సరే కానీండి అక్కమాటను జవదాటలేను" అంది కమల

"ఒక గంటలో నా సామానంతా పట్టుకొస్తా" నని బజార్లోకి పరుగెత్తాడు రామారావు.

ఇంతలో శేఖర్ వచ్చాడు లోపలికి

పెద్ద బావగార్ని పిల్లలంతా గౌరవించారు

శేఖర్, రాజేశ్వరి వారి వద్ద సెలవు తీసుకొని బయలుదేరారు. త్రోవలో అన్నది రాజేశ్వరి:

"శేఖర్! ఆ పిల్లలతో మాట్లాడుతూంటే ఏదో మనశ్శాంతిగా ఉంది."

"చాలా సంతోషం, రాజా!"

"అయినా, ఎక్కడో హృదయంలో మంటగా ఉంది, శేఖర్! ఆ రోజు నాన్న ఇచ్చిన పాకెట్ తీసి ఉంటే నేను నాన్నను ఆప్యాయంగా పలుకరించి ఉంటే ప్చ్! శేఖర్! ఈ మంట ఆరదా? ఈ మమత తీరదా?"

"తీరతుంది, రాజా! నీ వెవరో తెలుసుకున్నావ్ నీ రక్త బంధువులను చేరుకున్నావ్. అందుకే సంతోషించా రాజా! కోరికలన్నీ తీరితే మానవుడు దేవుణ్ణి మరిచిపోతాడు, రాజా! క్రమంగా ధైర్యంతో శాంతపడు ఉన్నవా గౌరవించు వారి హృదయాలలో నీవు కూడా ఆరని మంటలను రేపకు. ఆరని మంట కెంత భయంకరమైనవో తెలుసున్నావు గదా?" అన్నాడు శేఖర్ భావగర్భితంగా

రాజేశ్వరి శేఖర్ కండ్లలోకి చూసింది ఎట్టకేలకూ — "అలాగే ప్రయత్నిస్తాను, శేఖర్! తల్లియ దత్యంత గౌరవం కలిగి, ఉత్తమ పురుషుడనైన నీ సాహచర్యంలో కొన్నాళ్ళకు నాలోని మాతృద్వేషం తగ్గిపోతుందేమో తప్పక ప్రయత్నిస్తాను, శేఖర్" అన్నది రాజేశ్వరి, శేఖర్ చేయి పట్టుకొని

శేఖర్ ఉత్సాహంగా, సంతోషంగా రాజేశ్వరి చేతిని మృదువుగా నొక్కాడు.

(సమాప్తం)

—దేశిరాజు పద్మప్రియ

అస్తమిస్తున్న సూర్యుడు బంగారు బింబంలా లేదు మసగ్గా తోమిన ఇత్తడి పళ్ళెం లాగా లేదు సూర్యుడి లాగే ఉన్నాడు కాని, ఆ సమయంలో అతణ్ణే ఉదయిస్తున్న చంద్రుడని బుకాయిస్తే నమ్మని అమాయకులు తక్కువ.

సముద్రపు ఒడ్డున నిలుచున్న కనకయ్య వల్లని గాలికి ఒళ్ళు మరిచి పోవడం లేదు. కిరటాలమీది మరగని మూస్తూ కలలు కనడం లేదు. మధ్యాహ్నం వేళ సూర్యుళ్ళా మండిపోతున్నాడు కడుపులో ఆకలి కరకర లాడకపోయినా, అలవాటు వడ్డ ప్రాణం 'మందు' కోసం తహతహ లాడుతూంది.

అతని కాళ్ళ నిక్కరూ, ఎప్పుడో తెల్లదనాన్ని పోగొట్టుకున్న తెల్లని షర్టూ గాలికి కిసకిస లాడుతున్నాయి.

కనకయ్యకి బాటు పరుకు అలవాటు లేదు.

రెండు రోజుల నుంచి మందు పడలేదు అందుకే తెగ ఖదిగా ఉంది.

'అప్పలమ్మొండ కావలిస్తే కడుపు నిండా బాటు పోస్తుంది, డబ్బు లుచ్చుకోకుండా. అంతరవాత రంబ బాటే గుంటనికూడా పరుదుబాటు చేస్తది'

పరుండుచేత మొదటి పంటే ఇష్టం లేకపోయినా, రెండో దాని కోసమైనా అప్పలమ్మ దగ్గరికి వెళతాడు కాన్‌స్టేబుల్ కనకయ్య కాని, అదయినా ఓ పెగ్గు వడ్డాకే అందుచేత అప్పలమ్మొండ కాడి కెళ్ళా మని ఉన్నా వెళ్ళలేదు కాదు, వెళ్ళలేకపోయాడు

నిన్నపోయంగా సముద్రం వేపు చూస్తూన్న కనకయ్యకి సముద్రపు కెరటాలు పీపా వలికి ముంచుకో పరుగెడుతూన్న మందు లాగానూ, సముద్రపు ఒడ్డున వల్లని కొండరాళ్ళు, దాని మధ్య వేపుడు మాంసం ముక్కల్లాగానూ కనిపించాయి.

వాస్తవంలో పడి నోరు తడి చేసుకున్నాడు కనకయ్య

రాత్రి డ్యూటీ జ్ఞాపకం వచ్చేసరికి కాళ్ళు మెమ్మదిగా ఇంటిదారి పట్టాయి 'దార్లో కిట్టుగారు అగుపడ్డా బాగుణ్ణు— అయిదో, పదో పేలదు అడిగుంటును ' మనసులో అతి కన్నాడు కనకయ్య

పాడ్డుకీ, కనకయ్యకీ ఖుదాసుబంధం ఉంది.

సముద్రపు ఒడ్డునున్న మేడలు మందు పడని కారణంగా ముందుకి కదల్లేక కొయ్యాన్న పెద్ద వ్యగాల్లా ఉన్నాయి

సముద్రపు పోరు— అవన్నీ కలిసి మందు కోసం పెడుతూన్న మోసలా ఉంది. ఇక ఇంటి ముందు మామిడి పువ్వు వాసనకి చిలాజేసింది కనకయ్యకు.

చీకటి పడ్డా ఇంకా దీపాలు పెట్టని తన ఇల్లు కైలు మూల కొట్టు లాగానూ, తెరిచి ఉన్న తలుపులు సెంట్రల్ జైలు చిన్న గేటు లాగానూ కనిపించా యతనికి

ఇంట్లో దూరగానే—'నాన్నా! పువ్వ కాలు కొనాలి ఏనీలం పందు కొన్నాన్నా! నాన్నా! అమ్మ కొత్తిందీ' అంటూ ఎప్పటిలా వచ్చి మీద పడలేదు ముగ్గురు పిల్లలూ వాళ్ళ జాడే లేదు

"బాధ్యత లేని మనిషి! నీ తాగుడే పేదీ కాని, ఇందరోటి పిల్లల్ని కన్నానని కాని, అళ్ళకి తిండి గుడ్డా ఎట్టాలని కాని లేదు నీకు ఇంటిలో బియ్యం మున్నాయో, లేదో — బియ్యం మాటేల? ఇయార్టికి కిరసనూనైనా ఉందో లేదో నీ కవునరల్లేదు

"నీ కసి ఏం మాటేలా గున్నా, జీతం రాల్లన్నా కల్ల క్కనబడనియ్యవు ఏం బతుకు .. ఛీఛీ ఛీ!" ఇంతకీ పదింత లవాలనుకున్న కనకయ్య భార్య మాలక్ష్మి నోరు వెగలేదు. బాధతో, దుఃఖంతో అదెప్పుడో వూడుకు పోయింది. తొందరగా డ్రెస్సు వేసుకుంటూన్న కనకయ్య కేసి నిర్లిప్తంగా చూస్తూంది

పంజరం లోంచి బయటి పడ్డ పక్షిలా ఇల్లు దాటాడు కనకయ్య 'ఇయ్యాల జీనం పది రూపాయ లన్నా సంపాయించాలి, మందు కొట్టాలి ' అరోచిస్తూనే స్టేషన్‌కి వెళ్ళాడు చేననుకాడ ఎవరి బాధల్లో వాళ్ళున్నారు తిన్నగా రైటర్ దగ్గరికి వెళ్ళాడు.

"ఈవేళ డీటుంది " కనకయ్య గుండె నాట్యం చేసింది

"డీటు, వా సామిరంగా! వది రూపాయు లేటి కర్మ? వంద రూపాయ ల్నాగీ గల్బు" అని పైకనేసే అమాయకుడు కాదు కనకయ్య.

డ్యూటీ బుక్కులో సంతకం చేసి, వీధి చివరన ఉన్న మురళి కెఫే కేసి బయలు దేరాడు 'తిండి తిని ఎటెల్లాలి?' కనకయ్య లోని పోలీసు గూటిలోని సాలెపురుగులా కదిలాడు.

ప్రొహిబిషన్, సిపి, ఎమర్జెన్సీ—ఆ పోలీసుని ఊరిస్తున్నాయి.

మురళికెఫేలో నుమ్మగా భోజనం చేసి, అరువు వ్రాయించేసి, కారా కిళ్ళీ బిగించి, 'కంపెనీ రోడ్డు' కేసి దారి తీశాడు కనకయ్య.

కనకయ్య లాంటి వాళ్ళు కంపెనీ రోడ్డ వేసినా, కేన్సులున్ను రసికులు దాన్ని 'లవ్ రోడ్డు', 'లవ్ బర్డ్స్ రోడ్డని తియ్యగా పిలవడం కద్దు

బ్రహ్మచారులు కొందరు దాన్ని 'బాచిలర్స్ పారడైజ్' అనికూడా అంటారు, తమ సంతృప్తి కోసం

(పై నుదహరించిన నామదేయములను బట్టి ఆచోట ఏమి జరుగుచుండునో పాఠకులకు విశదమై ఉండునని భావింతుతా భావన.)

అలాంటి కంపెనీ రోడ్డు (మనంకూడా అలాగే అందాం) లోని ముఖ్యమైన పెంటరుకి వచ్చి చుట్టూ చూశాడు కనకయ్య

రాత్రి పదవడాని కింకా వది నిమిషాలు ఉండవచ్చు

కిరసనాయిలు ద